Regd. No: H/NL 18

విడి ప్రతి 50 పైసలు

శుక్రవారం 6-8-76

నిర్మల్
రబ్బరు బెల్టులు
ఎల్లప్పుడూ వాడండి.
—డీలరు—
సాధు నారాయణరావు
అండ్ కంపెని
నెల్లూరు. ఫోన్ : 929

జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 48 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 32

MODI
TERENE
SUITINGS
SHIRTINGS
DRESS MATERIALS
MODERN STORES
TRUNK ROAD
NELLORE.

# జైపాల్ రెడ్డి తొలగింపు-
## తీగలాగినా డొంక కదిలే ప్రమాదమేమీ లేదు!

**మా హైదరాబాదు విలేఖరి**

తీగలాగితే డొంకంతా కదులుతుంది అనేది జీవితంలో సామాన్యమైన సామెత. కానివేటగాని పరిభాషలో అది ఒకసాధనం. కలుగులోవున్న పామును బయటకు తీసుకొని రావడానికి పొగపెట్టినట్లు! అదే విధంగా డొంకలో దాగున్న జంతువులన్నీ తీగలాగితే బయటపడతాయనేది వేటగాని ప్రయోజనం.

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు శాసనసభా పార్టీ కార్యవర్గం సోమవారంనాటి కార్యవర్గ సమావేశంలో జైపాల్ రెడ్డిని పార్టీ సభ్యత్వం నుండి సస్పెండ్ చేయడం పొగపెట్టడం వంటిదేనని కొందరి అభిప్రాయం.

అసెంబ్లీలో కాంగ్రెసుపార్టీ బలం 240 మందికి పైగావుంది. సుమారుగా అసెంబ్లీలో ప్రతిపక్షబలం చాలాతక్కువ. అందుచేత ఒక కాంగ్రెసు సభ్యుణ్ణి కాంగ్రెసుపార్టీ నుండి తొలగించడంచేత కాంగ్రెసుబలంతగ్గిపోయే ప్రమాదం మంత్రివర్గానికి ఏమీలేదు.

మరి జైపాల్ రెడ్డిని పార్టీ సభ్యత్వం నుండి తొలగిస్తే లాభనష్టాలు ఏమిటి? జైపాల్ యువ శాసనసభ్యుడు. కల్వకుర్తి నియోజకవర్గంనుండి తెలంగాణా వేర్పాటు ఉద్యమం ప్రారంభమవుతున్న రోజుల్లో ఎన్నికయ్యాడు. అంతకుముందునుండి ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి రాజకీయాల్లో అనాటి ముఖ్యమంత్రి బ్రహ్మానంద రెడ్డి అనుచరుడుగా పనిచేసినవాడు.

అప్పటినుండి అయన బ్రహ్మానందరెడ్డి ప్రతినిధిగానే వ్యవహరిస్తూ వచ్చాడు. ఉద్వేగమయిన వ్యక్తి; ప్రతిభగల వక్త; ఒకనాడు గడ్డకట్టిన సమైక్యవాది అయినా ఆంధ్రా వేర్పాటు ఉద్యమంరోజుల నాటికి డాక్టరు చెన్నారెడ్డి తెలంగాణా ఫ్రంటులో ప్రముఖ సభ్యుడుకావడం. ఫ్రంటు విచ్ఛిన్నంకావడానికి తోడ్పడడం కూడా అయన రాజకీయజీవితంలో భాగం. దీనంతటికీ కారణం బ్రహ్మానందరెడ్డి రాజకీయాలే. ఎన్నికలతర్వాత పి.వి.ని బ్రహ్మానందరెడ్డి వర్గమంతా వ్యతిరేకించింది. బ్రహ్మానందరెడ్డి రాజీనామా తర్వాత పి.వి. ని తన తర్వాత ముఖ్యమంత్రిగా ప్రతిపాదనచేస్తే ఆ వర్గం తమ ప్రాబల్యం నిలుస్తుందనుకున్నారు. కాని ఆ ఆశ ఫలించలేదు.

ఏడాది రాష్ట్రపతిపాలన తర్వాత షట్సూత్ర ప్రాతిపదికపై వచ్చిన వెంగళరావు ముఖ్యమంత్రిత్వానికికూడా ఆ వర్గం వ్యతిరేకమే అయింది. పి.వి. వర్గం అనాటికి తీవ్ర అసంతృప్తివర్గం. వారితో చేతులు కలిపి బ్రహ్మానందరెడ్డీయులు కేంద్ర నాయకులముందు వెంగళరావుపార్టీ నాయకత్వాన్ని వ్యతిరేకించారు. పోనీ రామచంద్రారెడ్డినైనా ఐక్యంగా ప్రతిపాదించారా అంటే అదికూడా చేయలేకపోయారు.

తీరాముఖ్యమంత్రి అయ్యాక వెంగళరావు పట్ల తమ వైఖరి మార్చుకోలేకపోయారు. రోజురోజూ అయన మారుతాడనే ఆశించారు. కాని అది జరగలేదు. క్రమేణా ముఖ్యమంత్రి రాజీవైఖరి రెండువర్గాలలో వ్యక్తులను మూకా రాజకీయాలనుండి నిరాసక్తులను చేసింది.


జైపాల్ రెడ్డివంటి ఏ కొద్దిమంది శాసనసభ్యులనో మినహాయిస్తే రెండువర్గాల పార్టీలో రంగంయుకాని పోరు అంటే వారికి తమ తమ నాయకుల పట్ల విధేయతలు అనుబంధాలు లోపించాయని కాదు; స్థానిక వ్యవహారాల్లో ముఖ్యమంత్రికి అనుకూలంగా ఉండడమే శ్రేయస్కరమని భావించారు.

అందుకే మొన్న జరిగిన కౌన్సిల్ ఎన్నికలలో క్రాస్ఓటింగ్, యింకా యితర అవలక్షణాలు ఉన్నా, అనుకున్నట్లు అందరూ

—కొరవ 6 వ పేజీలో

ఫీల్డు మార్షల్

ఆయిలు యింజన్లు



5/6 H.P. 7/8 H.P.

ఎడగారుకు నీరు సమృద్ధిగా పెట్టలేమనే దిగులొద్దు. ఆ పని నాకు వదిలెయ్యండి. మీ భూమిలోని నీరును పైకితీసుకొచ్చి మీ పైరును ఏపుగా పెంచి, బంగారు పంటను మీ చేతికందిస్తా. ఆలస్యం చేయకండి. సన్నకారు రైతులకు (SFDA) ఇంకొన్ని సదుపాయాలు కల్గిస్తా.

తక్షణం నన్ను ఈ క్రింది అడ్రసులో కల్సుకోండి.

రాధాకృష్ణా ఎంటర్ ప్రైజస్

సుబేదారుపేటరోడ్డు – నెల్లూరు.

ఫోన్ : 1594

తయారుచేయువారు :
పటేల్ మాన్యుఫాక్చరర్స్, కోజరాట్

BATLIBOI

సోల్ డిస్ట్రిబ్యూటర్స్ :
బాట్లిబాయ్ అండ్ కంపెని, ప్రై. లి.
మద్రాసు - 600001.

# Chellarams

GROUP OF COMPANIES-INDIA




## PRICES SLASHED FURTHER

**PLEASE VISIT**

# BLUE MOON TEX

**KAPU STREET — NELLORE.**

---

PLEASE RUSH:

## 5% TO 10% DISCOUNT AT

# Terene sho

**GWALIOR SHOW ROOM**

**NELLORE.**

